కర్ణాటకను ఖతం చేసిన కాంగ్రెస్
దేశాన్ని ఆగం చేస్తున్న బీజేపీ
తెలంగాణపై దండయాత్రకు వస్తున్నయి
తస్మాత్ జాగ్రత్త తెలంగాణ ప్రజలారా
-వీర పూర్ణచందర్ రావు

కాంగ్రెస్ ఇస్తున్నది బోగస్ హామీ
ప్రజలు కొడతారు తరిమి తరిమి
బీఆర్ఎస్ ఉంటే అందుతాయి స్కీంలు
కాంగ్రెస్ వస్తే అవుతాయి అన్నీ స్కాంలు
-మాలోతు సురేష్

**91827 77222**
హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

## నాడు-నేడు

• ఏది తడి



నదుల పద సవ్వడి లేని చోట వాగు వంకలు జనం గొంతుకను తడుపుతాయి. నేలమ్మ దాహాన్ని తీర్చుతాయి. అయితే ఏడాది పొడుగునా వాటిని కళకళలాడేలా చేసేందుకు దగ్గరలోని నదీ పాయలతో అనుసంధానించే ప్రక్రియ ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రధాన మానేరు వాగుకు కూడా ఈ అవకాశం ఉన్నదే. గోదావరి నీళ్లను నదికి కలిపే మిడ్‌మానేరు ప్రాజెక్టు కనుక పూర్తి చేసి ఉంటే ఇది నిండుకుండలా ఉండేది. కానీ రైతు గోస పట్టని అప్పటి పాలకుల నిర్లక్ష్యం అక్కడ నీటితడి కూడా కనిపించని పరిస్థితి దాపురించేలా చేసింది.

• కేస్ స్టడీ



తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత నేలంతా పచ్చబడ్డది. నోళ్లు తెరిచిన బీళ్లు కడుపునిండా నీళ్లు తాగాయి. సిరిసిల్ల ప్రాంతంలోని మెట్టను గోదావరి జలాలతో అభిషేకిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నది. మిడ్‌మానేరు ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసింది. దీంతో మానేరువాగు జీవనదిగా ఆవిర్భవించింది. ఈ ప్రాంతం కోనసీమను తలపిస్తున్నది. చుట్టూ పెరిగిన భూగర్భ జలాలు ఐఏఎస్‌లకు పాఠ్యాంశంగా మారాయి. ఇక్కడి అన్నదాతల కోసం పనిచేసేందుకు బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి వందలాది మంది వలస వస్తున్నారు.

---

సెలెబ్రిటీ స్పెషల్

### ఏదేండ్లలో ఊహించని మార్పు

2011లో నేను అమెరికా నుంచి హైదరాబాద్‌కు వచ్చాను. అప్పట్లో మణికొండలో ఉండేవాణ్ని. కరెంట్ సరిగ్గా ఉండేదే కాదు. వాటర్ ప్రాబ్లమ్ ఎక్కువగా ఉండేది. వేసవిలో నీళ్లు, కరెంట్ లేక చాలా ఇబ్బందిపడేవాళ్లం. అటువంటిది ఇప్పుడు కరెంట్ పోవడం అంటే ఏంటో తెలియకుండా అయిపోయింది. నీళ్ల సమస్యే లేకుండా పోయింది.




ప్రస్తుతం నేను గచ్చిబౌలిలో ఉంటున్నా. ఈ ప్రాంతాన్ని చూస్తుంటే మాన్‌హట్టింగ్ నగరంలో ఉన్నామా అనిపిస్తున్నది. హైదరాబాద్‌లో చెరువులను అభివృద్ధి చేయడం చాలా బాగా నచ్చింది. దుర్గం చెరువు తీగల వంతెన గానీ, కాజాగూడ చెరువును డెవలప్ చేయడం గానీ చాలా హ్యాపీ అనిపిస్తున్నది. పదేండ్ల కిందట ఇలాంటి పరిస్థితులు కనిపించలేదు. ఈ పదేండ్లలో తెలంగాణ చాలా మారింది. ముఖ్యంగా హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయి. కొత్త రోడ్లు, ఫ్లై ఓవర్లు వచ్చాయి. ట్రాఫిక్ రెగ్యులేట్ అయింది. కొత్త సెక్రటేరియట్ వచ్చింది. తెలంగాణ ట్రూలీ బికమ్ సమ్‌థింగ్ ఎల్స్. నేను చాలా గర్వంగా ఫీలవుతున్నాను.

- అడవి శేష్, సినీ హీరో

# కోదాడ.. కొంగొత్తగా

**మల్లయ్య.. మస్తు అభివృద్ధి చేసిండు • వేనేపల్లి హయాంలో వెలవెల • ఉత్తమ్ దంపతులవి ఉత్త మాటలే..**

**నాలుగు దశాబ్దాల్లో జరుగని అభివృద్ధి నాలుగున్నరేళ్లల్లోనే..**



కోదాడ కథ..

**ఉమ్మడి రాష్ట్రంలో కోదాడ అభివృద్ధి కుంటుపడింది. ఈ నియోజకవర్గం నుంచి వేనేపల్లి చందర్‌రావు నాలుగు పర్యాయాలు గెలిచారు. ఎలాంటి ప్రగతి పనులు చేపట్టలేదు. కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ కుమార్‌రెడ్డి రెండుసార్లు, ఉత్తమ్ పద్మావతి ఒకసారి ఎన్నికయ్యారు. వీళ్లు రాజకీయంగా ఎదిగారు తప్ప, ప్రజల అవసరాలు తీర్చలేదు. ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంలా మారింది నియోజకవర్గ పరిస్థితి. వేనేపల్లి హయాంలో వెలవెల పోగా, ఉత్తమ్ దంపతులవి ఉత్తమాటలుగానే మిగిలాయి.**

**రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడింది. కోదాడ నుంచి బొల్లం మల్లయ్యయాదవ్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆయన ప్రత్యేక చొరవతో నలభై ఏండ్లలో జరుగని అభివృద్ధిని నాలుగున్నరేండ్లలో చేశారు. రూ.2,400 కోట్ల నిధులు తీసుకువచ్చారు. ముమ్మరంగా ప్రగతి పనులు చేపట్టారు. ఇప్పుడు నియోజకవర్గ రూపురేఖలు మారిపోయాయి. ఒక వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమంతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయి.**

గోదావరి జలాలు కోదాడ నియోజకవర్గాన్ని ముద్దాడాయి. మోతె, నడిగూడెం, మునగాల మండలాల్లో 18 వేల ఎకరాలకుపైగా బీడు భూములు సస్యశ్యామలం అయ్యాయి. రూ.21 కోట్లతో 5 చెక్‌డ్యాంల నిర్మాణంతో 3 వేల ఎకరాలు సాగు అవుతున్నది. శాంతినగర్, పాలవరం, మోతె, గోండ్రియాల, కోదాడలలో భూగర్భ జలాలు పెరిగాయి. పంటలు పుష్కలంగా పండుతుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రూ.31 కోట్లతో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పు వచ్చింది. 1,400 మందికి డబుల్ బెడ్రూం ఇండ్లు అందజేశారు. మరో 1,400 ఇండ్లు సిద్ధంగా ఉన్నాయి. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.60 కోట్ల 79 లక్షలు అందాయి. రూ.493 కోట్లు వెచ్చించి 118 గ్రామాలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు.

### రోడ్లకు మహర్దశ

2014 తర్వాత నియోజకవర్గంలోని రోడ్లకు మహర్దశ పట్టింది. ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ విభాగం కింద రూ.200 కోట్లతో ప్రతి గ్రామంలోనూ రోడ్లు అందుబాటులోకి వచ్చాయి. రూ.11 కోట్లతో అనంతగిరి – అమీనాబాద్, రూ.7 కోట్లతో శాంతినగర్ – నడిగూడెం, రూ.6 కోట్లతో కోదాడ – మేళ్లచెర్వు, రూ.7.5 కోట్లతో చిలుకూరు – జెర్రిపోతుల గూడెం, బరాఖత్‌గూడెం– నడిగూడెం, రూ.22.5 కోట్లతో నడిగూడెం – కాగితారామచంద్రాపురం, మునగాల– కేతవారిగూడెం వరకు రోడ్ల నిర్మాణం పూర్తయ్యింది. పంచాయతీరాజ్ విభాగం కింద 63 కిలోమీటర్ల మేర రూ.45 కోట్లు వెచ్చించి గ్రామీణ రహదారులు నిర్మించారు. రూ.20 కోట్లతో 460 కిలోమీటర్ల మేర మరమ్మతులు, రూ.50 కోట్లతో సీసీ రోడ్లు, రూ. 30 కోట్లతో డ్రైనేజీలు ఏర్పాటు అయ్యాయి.

### సుందరంగా కోదాడ పట్టణం

రూ.80 కోట్లతో కోదాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. సెంట్రల్ లైటింగ్ సిస్టమ్, డివైడర్ల విస్తరణ, సింగిల్ హార్మోన్ లైట్లతో పాటు శ్మశాన వాటికలు, రూ.60.65 కోట్లతో పచ్చదనం, ప్రకృతి వనాలు, రూ.4 కోట్లతో స్ట్రోం వాటర్ డ్రెయిన్‌ల నిర్మాణం, రూ.3.45 కోట్లతో మురుగుకాల్వలు, రూ.3.11 కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణం, రూ.25.08 కోట్లతో వాటర్ ట్యాంకు, పైప్‌లైన్లు, రూ.3 కోట్లతో అనంతగిరి రోడ్డు, బాలాజీనగర్‌లో వైకుంఠధామాలను నిర్మించారు. రూ.31 కోట్లతో పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుదీకరణ, వంటశాలలు, ప్రహరీలను నిర్మించారు.

### వెలుగులు నింపిన దళితబంధు


గుడిబండ గ్రామంలో వంద మంది దళితులకు రూ.10 కోట్లతో పలు రకాల యూనిట్లను అందజేశారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ కింద లబ్ధిదారులకు రూ.22 కోట్లు ఇచ్చారు. 44,142 మందికి ఆసరా పింఛన్లు అందుతున్నాయి. నిరుపేదలకు రూ.25 కోట్లతో ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఎమ్మెల్యే ఆర్థిక సాయం చేశారు. కల్యాణలక్ష్మి కింద 6,859 మంది లబ్ధిదారులకు 60.79 కోట్లు ప్రభుత్వం అందించింది. 118 గ్రామాలలో మిషన్ భగీరథ తో స్వచ్ఛమైన నీటిని ప్రభుత్వం అందిస్తున్నది.

### మెరుగైన వైద్య సేవలు

రూ.కోట్లు వెచ్చించి మునగాలలో నూతన ప్రభుత్వ దవాఖాన, రేపాల, త్రిపురవరం, అనంతగిరి, మోతె, చిలుకూరులో దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేశారు. దవాఖానల్లో అంతర్గత రోడ్లు నిర్మించారు. కోదాడలో డయాలసిస్ సెంటర్ అందుబాటులోకి వచ్చింది.



ఫన్‌టాస్టిక్




# కురు వృద్ధుల్... ప్రచార బాంధవుల్...

**గాంధీ** భవన్‌లో ఆ గదిలోకి వస్తూనే సీనియర్ రిపోర్టర్ ఒక్కసారిగా బెదిరిపోయాడు. వాళ్లను చూసి తనను తాను గిల్లుకున్నాడు. నేనేం టైం మెషీన్‌లో లేను కదా? అనుకున్నాడు. ఆదిత్య 369లో బాలకృష్ణ శ్రీకృష్ణ దేవరాయల కాలంలోకి వెళ్లినట్టు తాను జలగం వెంగళరావు, మర్రి చెన్నారెడ్డి కాలంలోకి వచ్చానా? ఏమిటీ అని అయోమయంలో ఉండిపోయాడు.

**రిపోర్టర్ పరిస్థితి గమనించిన అమరసింహారెడ్డి... 'రావయ్యా రా... నువ్వు మమ్మల్ని చూస్తున్నది నిజమే. ఇది కల కాదు, టైం మిషన్ కాదు. నేను నేనే, వీళ్లంతా వీళ్లే...' అని నవ్వుతూ చెప్పి ఆయాసం రావడంతో ఆగిపోయాడు.**

ఇది గాంధీ భవనేనా? రిటైర్ అయిన నాయకుల కాలక్షేపం కోసం ఏర్పాటు చేసిన పేకాట క్లబ్బా?... అని తనలో తానే అనుకుంటుంటే ...

**'అలాంటిదేమీ లేదు. తెలంగాణ ఏర్పడగానే పేకాట క్లబ్‌లను మూసేశారు కదా? టికెట్ రాని, టికెట్ వచ్చే అవకాశం లేని, టికెట్ వచ్చినా గెలవని, ప్రచారం చేయలేని, ప్రచారం చేసినా ఫలితం ఉండని వారందరినీ ఒక చోటకు చేర్చి హస్తం ప్రచార కమిటీ ఏర్పాటు చేశారు. ప్రచారానికి దూరంగా ఉండడమే మేం చేసే ప్రచారం. ఏమంటారు. శ్రీదండరెడ్డి గారు' ..**

కొత్తగా చేరిన అపజయ శాంతి అయోమయంగా చూస్తుంటే.. 'మీకూ మాకూ పెద్ద తేడా లేదమ్మా. మీరు సినిమాల్లో ఎప్పుడో రిటైర్ అయి, రాజకీయాల్లోకి వచ్చారు. ఇక్కడా ఎప్పుడో రిటైర్ అయ్యారు. ఒక రకంగా మీ కన్నా మేం జూనియర్‌లం. మేం రాజకీయాల్లోనే రిటైర్ అయ్యాం. మీరు సినిమాలు, రాజకీయాలు రెండింటిలో రిటైర్ అయ్యారు. అలా మా కన్నా సీనియర్ కాబట్టే, మీ నాయకత్వంలో ఈ కమిటీ వేశారు. ఏమంటావ్ శ్రీదండన్న' అని అమరసింహారెడ్డి మళ్లీ నవ్వారు. గట్టిగా నవ్వడంతో ఆయాసం ఎక్కువైంది. ఏమన్నా అవుతుందేమో అని అంతా కంగారు పడ్డారు.

**అపజయ శాంతి హైకమాండ్‌కు ఫోన్ చేసి తమ కమిటీ పని ప్రారంభించిందని, మొదటి తీర్మానం కాపీ పంపించారు.**

తమ కమిటీలో అందరి వయసు, ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తమ గదిలో నిరంతరం ఇద్దరు డాక్టర్లు ఉండేట్టు ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. అందరూ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

**ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం... మెడలు వంచుతాం... మా తడాఖా చూపిస్తాం... అని గట్టిగా నినాదాలు చేశారు. ముందు వరుసలో ఇద్దరు, వెనుక వరుసలో ముగ్గురు దభేలున పడ్డట్టు సౌండ్ వచ్చింది.**

భయపడాల్సిన అవసరం లేదు. మీ తీర్మానాన్ని చదివి వెంటనే మన గదిలో ఇద్దరు డ్యూటీ డాక్టర్లతో పాటు, ఆక్సిజన్ సిలిండర్లు ఉంచారు. అని ఆఫీస్ సిబ్బంది వచ్చి ధైర్యం చెప్పారు. నినాదాలు గట్టిగా చేయడంతో బీపీ డౌనయితే గుడ్లు తేలేసిన వాళ్లకి ఆక్సిజన్ పెట్టారు.

**వెంటిలేటర్ మీదున్న పార్టీకి, ఆక్సిజన్ మీదున్న సీనియర్లు భలే ఉంది కదా?... అని వెనక నుంచి ఎవరో జోక్ వేశారు. సీరియస్ పరిస్థితిలో జోకులు ఆరోగ్యానికి మంచిదికాదు అనుకొని రిపోర్టర్ మెల్లగా అక్కడి నుంచి జారుకున్నాడు.**

■ మురళి

---

ద లీడర్..




# మాలీ పటేల్ టు పొలిటీషియన్

## అంజయ్య యాదవ్‌ది సుదీర్ఘ రాజకీయ చరిత్ర

• షాద్‌నగర్‌లో ఉద్యమానికి ఊపిరి
• ప్రజాసేవలో ముందడుగు

**ఒకప్పుడు ఆయన మాలీపటేల్. ప్రజా సమస్యలను దగ్గరగా చూశారు. సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారిని చూశారు. బస్సు కిరాయిలకు డబ్బులు ఇచ్చేవారు. రెవెన్యూ స్టాంప్ పేపర్లను ఉచితంగా అందజేశారు. మంచినీటి కోసం బాధపడుతున్న వారిని చూసి, సొంత డబ్బులతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణ ఇప్పించారు. ప్రజల్లో ఒకడిగా ఆడుతూ.. పాడుతూ.. ప్రజల పక్షాన నిలుస్తున్నారు యెల్గనమోని అంజయ్య యాదవ్.**

ఎమ్మెల్యే యెల్గనమోని అంజయ్య యాదవ్ కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలో పుట్టారు. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత గ్రామానికి వచ్చిన మాలీ పటేల్‌గా విధుల్లో చేరారు. గ్రామస్తులకు ఎన్నో సేవలను అందించారు. ప్రజలకు మరింత సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమ సారథి కేసీఆర్ ఇచ్చిన పిలుపునందుకొని 2001లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం కేశంపేట జడ్పీటీసీగా విజయం సాధించారు. తెలంగాణ సత్తాను చవిచూపించారు. సీమాంధ్రులు అధికంగా ఉన్న షాద్‌నగర్ తాలూకాలో ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా విజయం సాధించారు. హ్యాట్రిక్ విక్టరీ కోసం తాజా ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.

### సేవలో మేటి..

ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్.. పటేల్‌గా ఉన్నప్పుడు ప్రజలు పడుతున్న బాధలను చూశారు. సేవ చేయాలనుకున్నారు. ఎండాకాలంలో షాద్‌నగర్ పట్టణంతో పాటు, పలు ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ఉచితంగా నీళ్లను అందించేవారు. కరోనా సమయంలో ఉచితంగా ఆక్సిజన్ సిలిండర్లు, మందులను పంపిణీ చేశారు. ఆలయాల నిర్మాణానికి విరాళాలు అందజేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మూడుసార్లు మెగా జాబ్ మేళా నిర్వహించారు.



సంస్కృతికి పట్టం..

ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ ప్రజలతో మమేకమై ఉంటారు. నేటికీ ఆయన సొంత గ్రామంలో రచ్చకట్టపై కూర్చొని ప్రజలతో మాట్లాడుతారు. పండుగలు, పబ్బాలకు జనంతో కలిసి ఆడి పాడుతారు. భజనలు చేస్తారు. కోలాటం ఆడుతుంటారు. వాళ్ల సంస్కృతిలో భాగంగా గొల్ల కులస్తులు చేసే పండుగలను ప్రతియేటా చేస్తారు. హంగు, ఆర్భాటాలకు దూరంగా ఉంటారు.